

## ట్యాంక్ బండ్‌పై మళ్లీ ' సన్ డే ఫన్ డే

### సందర్శకులకు ఇక వారం వారం సందడే సందడి

హైదరాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త : ట్యాంక్ బండ్ ఇకపై ప్రతి ఆదివారం సందర్శకుల మయం కానుంది. కరోనా నేపథ్యంలో ఇన్నాళ్లు నిలిచి పోయిన సన్ డే ఫన్ డేను ప్రజల డిమాండ్ మేరకు తిరిగి పున: ప్రారంభిస్తున్నారు. ఇందుకు గాను సందర్శకుల కోసం ట్యాంక్ బండ్‌ను మరోసారి సిద్ధం చేయనున్నారు. ఇందుకోసం రాక పోకలను కట్టడి చేస్తారు. సన్ డే ఫన్ డే కోసం ప్రతి శని , ఆదివారాలల్లో సాయంత్రం 4 గంటల నుండి రాత్రి పది గంటల వరకు సాధారణ రాక పోకలను దారి మళ్లించడం ద్వారా సందర్శకులకు ఫ్రీ ట్యాంక్ బండ్‌గా మారుస్తున్నారు. లోయర్ ట్యాంక్ బండ్ మీదుగా రాక పోకలను దారి మళ్లించనున్నారు. ట్యాంక్ బండ్ మీదుగా వచ్చే ప్రయాణికులు ఈ విషయం గమనంలోకి తీసుకోవాలని అధికారులు చెబుతున్నారు.



# హైదరాబాద్ వార్త

# జయహో తిరంగా



ట్యాంకుబండ్‌పై ఫ్రీడం ర్యాలీలో పాల్గొన్న జిహెచ్ఎంసి సిబ్బంది

### ప్రతి ఒక్కరిలో దేశ భక్తి పెంపొందించే దిశగా వజ్రోత్సవాలు

### రాష్ట్ర వజ్రోత్సవ కమిటీ చైర్మన్ ఎంపీ కే.కేశవరావు

### జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఘనంగా ఫ్రీడమ్ ర్యాలీ

ధర్నాచౌక్, ఆగస్ట్ 13, ప్రభాతవార్త: ప్రతి ఒక్క భారతీయుడిలో దేశభక్తి పెంపొందించే దిశగా వజ్రోత్సవాలు నిర్వహించటం జరుగుతోందని రాష్ట్ర వజ్రోత్సవ కమిటీ ఛైర్మన్, ఎంపీ కే.కేశవరావు అన్నారు. శనివారం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన ద్వారం నుండి ట్యాంక్‌బండ్‌పై నున్న వివేకానంద విగ్రహం వరకు ఫ్రీడం ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర పశుసంవర్ధకశాఖా మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, హోం మంత్రి మహమూద్ అలి, సి.ఎస్.సోమేష్ కుమార్, అడిషనల్ డి.జి. జితేందర్, కమీషనర్ లోకేష్ కుమార్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటి మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, ఎంఎల్‌సీలు వాణీదేవి, ఎం.ఎస్.ప్రభాకర్‌రావు, యెగ్గే మల్లేశం, ఎంఎల్‌ఏలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, దానం నాగేందర్ తదితరులు పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ ఆగస్ట్ 8 నుండి 22 వరకు జరగనున్న వజ్రోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వినూత్న కార్యక్రమాలకు ప్రజల నుండి మంచి స్పందన వస్తోందని తెలిపారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో ఆనాటి పోరాట స్ఫూర్తి, త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు పోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ వజ్రోత్సవాలను నిర్ణయించటం జరిగిందని పేర్కొన్నారు. మంత్రి తలసాని మాట్లాడుతూ స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వజ్రోత్సవాలు నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. సీఎస్ సోమేష్‌కుమార్ మాట్లాడుతూ వజ్రోత్సవాలలో





తిరంగా యాత్రలో నగర మేయర్, డిప్యూటీ మేయర్, ఎమ్మెల్సీ వాణిదేవి

అధిక సంఖ్యలో పాల్గొనటం సంతోషంగా ఉందని అన్నారు. 16 వ తేదీ ఉదయం 11.30 గంటలకు ఎక్కడివారు అక్కడే ఆగిపోయి జాతీయ గీతాలపన చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ వజ్రోత్సవాలలో భాగంగా 20 లక్షల జాతీయ జెండాలను రాష్ట్రంలో పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు. ఈ ఫ్రీడం ర్యాలీలో జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బంది, ఎంటమాలజి, డిఆర్ఎఫ్ బృందాలు, ఉన్నతాధికారులు, స్వయం సహాయక బృందాలు, ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి., భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొని భారత్ మాతాకు జై అంటూ నినదించారు. ఈ ర్యాలీ భారత దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పే విధంగా ఉందని పలువురు హర్షం వ్యక్తం చేశారు.



కంట్రీక్లబ్‌లో అజాదీకా అమృత్ మహోత్సవం సందర్భంగా తిరంగా ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్

## పాతబస్తీలో యువకుడు అదృశ్యం

యాకుత్‌పుర, ఆగష్టు 13 ప్రభాతవార్త : పాతబస్తీలో ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. అత్తాపూర్‌లోని కర్ణి మాత మందిరం పాండురంగారావు బస్తీకి చెందిన వై.శంకర్ కుమారుడు వై.గోపాల్ (28) వృత్తి రీత్యా లేబర్. ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం రెండు సమయంలో గోపాల్ ఇంటి నుంచి బయలు దేరి పాతబస్తీలోని చార్మినార్ ప్రాంతాలకు వెళ్లాడు. తిరిగి ఇంత వరకు గోపాల్ ఇంటికి చేరుకోలేదు. అతని కోసం కుటుంబ సభ్యులు అన్ని చోట్ల వెతికినా పలితం లేకపోయింది. దీంతో తన కుమారుడై గోపాల్ కనిపించటం లేదంటు తండ్రి శంకర్ చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా గోపాల్‌కు తెలుగు, హిందీ భాషలు తెలుసు. ఈ కేసును చార్మినార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రూ. 10కే కిలో టమాట

- వారం రోజులుగా పడిపోయిన ధర
- అమ్మలేక రోడ్డుపై పారబోస్తున్న రైతులు
- గల్లీలో తిరిగి ఆటోలపై విక్రయించుకుంటున్న వ్యాపారులు
- అటు ధరలు తగ్గడంతో వినియోగదారుల హర్షం

హైదరాబాద్ ఆగస్టు 13 ప్రభాతవార్త : ఏమండి.. కూరగాయలు తెస్తారా? అని గృహిణి అంటే ముందుగా గుర్తుకు వచ్చేది టమాట. ఆ.. తెస్తానులే ఇంతకూ టమాట కూడా తేవాలా అంటే ఔను ఓ నాలుగు కిలోలు తీసుకు రండి అని ఇంటావిడ నుండి సమాధానం వస్తుంది. ఎందుకో తెలుసా.. ఇప్పుడు కిలో టమాట అక్షరాల రూ. 10 మాత్రమే . కొన్ని మార్కెట్‌లలో రూ. 10కే కిలోన్నర కూడా ఇస్తున్నారు. ఒక్క సారిగా ధరలు పడి పోవడంతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తూ రెండు మూడు నాలుగేసి కిలోల చొప్పన కొంటుంటే.. టమాట పంట పండించిన



రైతులు మాత్రం ఏం చేయాలో తెలియక హతాశులవు తున్నారు. కొందరు కడుపు మండి రోడ్డుపైనే పార బోసి వెళ్తున్నారు. పంట పండించేందుకు పెట్టిన పెట్టుబడి ( లాగోడి ) కూడా తమకు గిట్టుబాటు కావడం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా కూరగాయల మార్కెట్‌లలో రైతుల వద్ద నుండి కిలో ఒక్కింటికి రూ. 5కే కొనుగోలు చేసుకుని వినియోగదారులకు మాత్రం రెట్టింపు ధరలకు అంటే కిలో రూ. 10కి విక్రయిస్తున్నారు. వినియోగదారులు మార్కెట్‌కు రాలేని పరిస్థితి ఉన్న గృహిణుల ను దృష్టిలో ఉంచుకుని ట్రాలీ ఆటోలలో కాలనీలలో తిరుగుతూ రూ. 50కే ఐదు కిలోలు విక్రయి స్తున్నారు. టమాట మినహా ఇతర కూరగాయల ధరలు మాత్రం రూ. 50 నుండి 60 రూపాయ లు పలుకుతున్నాయి. పచ్చి మిరప కాయలు కిలో రూ. 60 ఉండగా ఇతర కూరగాయల ధరలు మాత్రం కిలో 50 రూపాయల వరకు పలుకుతున్నాయి. కూరగాయల ధరలు ఇలా టమాటో కిలో రూ. 10 పలుకుతుండగా, బెండ కాయ కిలో 50, బీర కాయలు కిలో రూ. 85, చిక్కుడు కిలో 80, బీన్స్ అయితే ఏకంగా కిలో రూ. 100 వరకు పలుకుతోంది. ఇక కాకరకాయ కిలో రూ. 45 నుండి రూ. 50కి విక్రయాలు చేస్తున్నారు. ఉల్లిగడ్డలు ఇంకా ధరలు దిగి రావడం లేదు. కిలో లెక్కన చూస్తే రూ. 30 వరకు పలుకుతుండగా వంద లెక్కన తీసుకుంటే 3 నుండి 4 కిలోల వరకు ఇస్తున్నారు. 4 కిలోలు ఇచ్చే ఉల్లిగడ్డ అయితే వర్షాలకు పాడై మురిగి పోయి ఉంటోందం టున్నారు. పచ్చి మిరపకాయలు ఇంకా దిగి రావడం లేదు. గత రెండు నెలలుగా అది కిలో రూ. 70 నుండి 80 వరకే ఉంటోంది. గోరు చిక్కుడుగాయ ( చెవుల కాయ) అయితే కిలో రూ. 40 నండి రూ. 50 వరకు పలుకుతోంది. గోరు చిక్కుడును గిల్లుకోవడానికే బోలెడంత సమయం తీసుకుంటుందని దానిని కొనుగోలు చేయలేమని కొందరు అటు వైపు కనీసం కన్నెత్తి కూడా చూడకపోతుండడంతో అది కాస్త మురిగి పోతోందని వర్తకులు చెబుతున్నారు. వారంతపు సంతల కోసం తాము టోకు మార్కెట్ ధరలతో కొనుగోలు చేసుకువచ్చామని తీరా జనాలు కొనుగోలు చేయడానికి ఆసక్తిని కనబరుచక పోవడంతో మురిగిపోయి మరింత నష్టపోతున్నామని చెబుతున్నారు. కొనుగోలు దారులు కొనేందుకు ఆసక్తిని చూపక పోవడంతో గోడౌన్‌ల లోనే నిలువ ఉంచుతున్న టమోటా, ఆలు, అలాగే గోబీ పువ్వు లాంటి కూరగాయలను మరింత మురగగొట్టుకుని ఇంకా నష్టపోతున్నామని వర్తకులు చెబుతున్నారు. ఇన్ని రోజులు అన్ని కూరగాయల ధరలు కిలో రూ. 50కి పైగానే అమ్ముకున్నారని వ్యాపారస్తులపై వినియోగదారులు మండిపడుతున్నారు. కూరగాయల ధరలు తగ్గడం తమ లాంటి మధ్యతరగతి వారికి కాస్తో కూస్తో ఊరటనే కదా.. ఇన్నాళ్లు నెలకు అదనంగా ఓ వెయ్యి రూపాయల వరకు అదనపు వ్యయం చేసుకోలేదా అని గుర్తు చేస్తున్నారు.

## ఉత్సాహంగా ఫ్రీడం రైడ్

### సమరయోధుల స్ఫూర్తితో ప్రగతి సాధించాలి

### సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



హైటెక్‌సిటీలో ఉత్సాహంగా కొనసాగుతున్న ఫ్రీడం రైడ్

గచ్చిబౌలి, ఆగస్టు 13 ప్రభాతవార్త : భారత్ మాతాకీ జై... వందేమాతరం... నినాదాలతో శనివారం సైబరాబాద్ మారుమ్రోగింది. స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో హైటెక్‌సిటీ పరిధిలో శనివారం ఫ్రీడం రైడ్ నిర్వహించారు. హైటెక్‌సిటీ పరిధిలో దాదాపు 25కిలోమీటర్ల మేర కొనసాగిన ఈ రైడ్ ఉత్సాహంగా సాగింది. దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి మీద ప్రారంభమైన ఈ రైడ్‌ను సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర జెండాఊపి ప్రారంభించారు. కేబుల్ బ్రిడ్జి నుంచి ప్రారంభమైన రైడ్ ఐకియా, బయోడైవర్‌సిటీ, గచ్చిబౌలి, డిఎల్ఎఫ్, విప్రో సర్కిల్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హెచ్‌సియుల మీదుగా గచ్చిబౌలి స్టేడియం వరకు ఫ్రీడం రైడ్ కొనసాగింది. ఈ ర్యాలీలో 400మంది రైడర్లతో పాటు స్థానికులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. స్వయంగా సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర బైక్ రైడింగ్‌లో పాల్గొని ఫ్రీడం రైడ్‌లో పాల్గొన్న వారిని ఉత్సాహపరిచారు. త్రివర్ణ పతాకాలను చేతబూని ఫ్రీడం రైడ్ కొనసాగింది. గచ్చిబౌలి స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో త్రివర్ణంలో ఉన్న బెలూన్లను సైబరాబాద్ కమీషనర్ ఆకాశంలోకి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా ఫ్రీడం రైడ్ నిర్వహించినట్లు తెలిపారు. దేశం కోసం తమ సర్వస్వాన్ని దారపోసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలని, వారి స్ఫూర్తితో ప్రగతి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ అవినాష్ మహంతి, డిసిపిలు శిల్పావల్లి, శ్రీనివాసరావు, ఏడిసిపి శ్రీనివాసరెడ్డితో పాటు ఎస్‌సిఎస్‌సి ప్రధాన కార్యదర్శి క్రిష్ణ ఏదుల, ఇన్స్‌పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



ఫ్రీడం రైడ్‌లో పాల్గొని బైక్ రైడింగ్ చేస్తున్న సైబరాబాద్ కమిషనర్

### మొక్కుబడిగానే

## ఆటో మీటర్లకు సీలింగ్

- తూనికలు కొలతలశాఖ నిర్లక్ష్యంతో తప్పని ఇబ్బందులు
- నగరంలో 1.30లక్షల ఆటోలు, రెండు కేంద్రాలు
- సీలింగ్ కోసం బారులు తీరుతున్న వాహనాలు
- అదనపు కేంద్రాలు ఏర్పాటు చేయాలంటూ గగ్గోలు



హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త: ఇటీవల ఆటోతనిఖీలు పెరగడంతో డ్రైవర్లంతా మీటర్ సీల్ బిగింపుకోసం ఆ కేంద్రాల వద్దకు పరుగులు పెడుతు న్నారు. దీంతో కే ంద్రాల వద్ద రద్దీ పెరుగుతుంది. రద్దీకి తగ్గ ఏర్పాటు లేకపోవడంతో సీలింగ్ కోసం వెళ్ళిన ఆటోలకు రోజంతా అక్కడే గడిచిపోతుంది. ఒక్కోసారి ఆటోఅక్కడే పెట్టి మరసటిరోజు వచ్చి సీలింగ్ వెయించుకునే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు డ్రైవర్లు తెలుపుతున్నారు. గ్రేటర్ పరిధిలో 1-30లక్షల ఆటోలు ఉండగా, రెండు మీటర్ సీలింగ్ కే ంద్రాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. 20-30 కిలోమీటర్లు విస్తరిం చిన నగరంలో సీలింగ్ కేంద్రాలు అందుబాటులో లేకపో వడంతో చాలా ప్రాంతాల్లో ఆటోడ్రైవర్లు సీలింగ్ చేసుకో కుంటానే నడుపుతున్నారు. ఒక్కసారి జారీ చేసిన సర్టిఫి కేట్ ఏడాదిపాటుఅమల్లో ఉంటుంది. మీటర్‌సీల్ లేకుండా రోడ్డు ఎక్కితే రవాణాశాఖతో పాటు ట్రాఫిక్ పోలీసులు చలాన్లు వసూలు చేస్తుంటారు. ఇలాంటి పరిస్థితి నేపథ్యం లో నిర్ణీత గడువులోగా ఏడాదికోసారి మీటర్ సీలింగ్ చేయించుకోవడానికి ఆటోరిక్షా డ్రైవర్లు కేంద్రాలకు వస్తుం టారు. దీనికి అనుగుణంగా మీటర్ సీలింగ్ కేంద్రాల వద్ద తూనికలు కొలతల అధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చే యాల్సి ఉంటుంది. ప్రస్తుతం అత్తాపూర్ లో, సైదాబాద్‌లోని సింగరేణి కాలనీలో ఆటోరిక్షా మీటర్ సీలింగ్ కేంద్రాలు ఉన్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని ఆటోలన్నింటికీ ఇక్కడే మీటర్ సీలింగ్ వేస్తుంటారు. ఎంతో దూరం నుంచి వస్తున్న ఆటోవాలాలు తూనికలు కొలతల అధికారుల తీరుతో తరుచూ ఇబ్బం దులకు గురవుతున్నారు. అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా, ఆందోళనలు చేసినా పట్టించుకోవడం లేదంటూ ఆటోడ్రై వర్లు వాపోతున్నారు. ప్రస్తుతం చాలా వరకు ఆటోలకు మీటర్లు ఉండటం లేదు. ప్రభు త్వ పరంగా నియంత్రణ లేకపోవడంతో ఆటో డ్రైవర్లు సైతం మీటర్ల విషయాన్ని పెద్ద గా పట్టించుకోవడం లేదు. కొన్ని సార్లు తూని కలు కొలతల అధికారులు మొక్కుబడిగానే ఆటోమీటర్లకు సీలింగ్ చేస్తున్నారన్న ఆరోపణ లు వినిపిస్తున్నాయి. సీలింగ్ వేసే ముందు ఆటో రెండు కిలోమీటర్ల దూరం నడిపిన తర్వాత అన్ని సరిగ్గా ఉంటేనే సీలింగ్ చేయాలి. కానీ ఎక్కువగా రద్దీ ఉన్ననేపథ్యంలో కొద్దిదూరం మాత్రమే నడిపి మీటర్ సీలింగ్ వేస్తున్నారు. మీటర్ల విషయంలో సంబంధింత అధికారులే కచ్చితమైన ప్రమాణాలు పాటించడంలేదు. ప్రస్తుతం నగరంలో 1.6కిలోమీటర్ల దూరానికి రూ.20లు వసూలు చేయాలి. ఆతర్వాత ప్రతి కిలోమీటర్‌కు రూ.11 చొప్పున,వెయిటింగ్ ప్రతినిమిషానికి 50పైసలు చొప్పున వసూలు చేయాలికానీ దీన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇష్టమొచ్చిన రేట్లతో ప్రయాణికులను అందినకాడనికి దోచుకుంటున్నారు.

**మరోకేంద్రం ఏర్పాటు చేయాలి..** ప్రస్తుతం గ్రేటర్ పరిధిలో మొత్తం రెండు మీటర్ సీలింగ్ కేంద్రాలు ఉండగా.. అందులో ఒకటి అత్తాపూర్‌లో.. మరొకటి సైదాబాద్ సింగ రేణికాలనీలో ఉంది. సికింద్రాబాద్, బాలానగర్, కూకట్‌పల్లి ప్రాంతాల నుంచి సీలింగ్ కేంద్రాలు ఆటోలు రావాల్సి వస్తోంది. ఒకవేళ అక్కడికి వచ్చినా అదేరోజు సీలింగ్ వేయలేకపోతున్నారు. ఈరెండు కేంద్రాల వద్ద నిత్యం వందలాది ఆటోలు బారులు తీరుతూ ఉంటు న్నా యి. ఈనేపథ్యంలో సికింద్రాబాద్‌లో చుట్టుప్రక్కల ప్రాం తాల్లో కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఆటోడ్రైవర్లకు అను కూలంగా ఉంటుందని ఆటోయూనియన్‌ల నాయకులు అభిప్రాయపడుతున్నారు.

### మహనీయుల త్యాగాలు అందరికి తెలియజేయాలి: హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

చిక్కడపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు వద్ద విబి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో శనివారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబూనీ యువకులు, మేధావులు, విద్యార్థినీ విద్యార్థులు, యువకులు, స్థానికులతో కలిసి భారీర్యాలీ నిర్వహించారు. ఫౌండేషన్ అధినేత్రి, బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి, రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారి, కవాడీగూడ కార్పొరేటర్ రచనశ్రీ, బిజెపి రాష్ట్ర నాయకులు మేకల సారంగపాణి, గోకమంగళ తదితరులు పాల్గొ న్నారు. మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని దత్తాత్రేయ అన్నారు. అన్నివర్గాల ప్రజలకు స్వాతంత్ర్యం ఏ విధంగా వచ్చింది,



మహనీయుల గురించి అవగాహన కలిగించాలన్నారు.

### హర్‌ఘర్ తిరంగా పేరుతో ద్విచక్రవాహనాల ర్యాలీ

చిక్కడపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త: హర్ ఘర్ తిరంగా పేరుతో ముషీరాబాద్ నియోజకవర్గలోని అన్ని డివిజన్‌లలో రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. భారీ సంఖ్యలో నాయకులు, కార ్యకర్తలు పాల్గొన్నారు. బిజెపి కార్పొరేటర్‌లు రవిచారి, ఎ.పావనీ వినయ్‌కుమార్, సుప్రియానవీన్‌గౌడ్, రచనశ్రీ తదితరులతో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు ఎ.వినయ్‌కుమార్, జి.భరత్‌గౌడ్ పాల్గొన్నారు.




